క్లుప్తంగా

శ్రీనివాసా.. గోవిందా



విశేష అలంకరణలో వేంకటేశ్వరస్వామి

కపిలేశ్వరపురం: అంగరలోని వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామికి విశేష పూజలు చేశారు. ఆలయ అర్చక బృందం స్వామిని అలంకరించి, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. దూరపు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వహణ కమిటీ, దాతలు సహకారంలో అన్నదానం చేశారు. అంగర, పడమర ఖండ్రిక గ్రామాల భక్తులతో పాటు ఆలమూరు, కె.గంగవరం మండలాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

షష్ఠి ఉత్సవాలకు పందిరి రాట ముహూర్తం



అంగర పందిరి రాట ముహూర్త పూజ చేస్తున్న భక్తులు

కపిలేశ్వరపురం: అంగర గ్రామంలోని వల్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి షష్ఠి ఉత్సవాలకు శనివారం తెల్లవారు జామున పందిరి రాట ముహూర్త పూజలు చేశారు. ఆలయ అర్చకుడు కొమాళ్ళపల్లి సత్య సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలోని పండితులు స్వామికి పూజలు చేశారు. ఉత్సవ నిర్వాహకులు, అంగర, పడమర ఖండ్రిక గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

ఆంజనేయునికి తమలపాకుల పూజ



స్వామి వారికి పూజలు నిర్వహిస్తున్న అర్చక స్వాములు

మండపేట: స్థానిక జనార్దన స్వామి వారి ఆలయం ఎదురుగా ఉన్న సువర్ణ ఆంజనేయ స్వామి వారికి శనివారం లక్ష గంధ సింధూర తమలపాకుల పూజ ఘనంగా నిర్వహించారు. చాతుర్మాస దీక్ష విరమణ సందర్భంగా దేవదాయ,ధర్మాదాయశాఖ, భక్తులు సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఆలయ అర్చకులు ఖండవల్లి గోపాలకృష్ణమాచార్యులు, భార్గవాచార్యులు, 15 మంది అర్చక బృందం లక్ష గంధ సింధూర, తమలపాకుల పూజలో పాల్గొన్నారు. మహిళా భక్తులు 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ చేశారు. అనంతరం నీరాజనం, మంత్రపుష్పాలు విశేష పూజలు జరిగాయి. ఆలయ ఈవో కామేశ్వరరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

జ్యోతి పరమాత్మ స్వరూపం

కాజులూరు: సమాజంలోని చీకట్లను తొలగించి మనస్సుకి ముక్తి మార్గాలను ప్రసాదించే జ్యోతి పరమాత్మ స్వరూపమని కార్తికమాసంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దీపారాధన చేయాలని వైఎస్సార్ సీపీ మండల మహిళా విభాగం కార్యదర్శి, గొల్లపాలెం ఉప సర్పంచ్ తాడి భువనేశ్వరిదేవి అన్నారు. కార్తిక మాసాన్ని పురస్కరించుకుని మొగలిపాలెం దుర్గాదేవి ఆలయ వద్ద శనివారం జ్యోతిర్లింగార్చన నిర్వహించారు. భువనేశ్వరిదేవి తదితరులు జ్యోతిర్లింగార్చనలో పాల్గొని జ్యోతులు వెలిగించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక నాయకులు కర్రి బస్విరెడ్డి, తాడి గనిరెడ్డి, నల్లమిల్లి బుల్లివెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్నాకు అనుమతి ఇవ్వాలని వినతి



ఎమ్మార్సీ సిబ్బందికి వినతిపత్రం అందిస్తున్న స్వీపర్లు

కె.గంగవరం: మండలానికి చెందిన ప్రభుత్వ పాఠశాల స్వీపర్లు ధర్నాకు అనుమతి ఇవ్వాలని ఎంఈఓకు వినతిపత్రం అందించారు. ఈ నెల 25న స్వీపర్ల సమస్యలపై రాష్ట్ర సంఘం పిలుపు మేరకు జిల్లా కేంద్రమైన అమలాపురం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో పాల్గొనడానికి అనుమతి ఇప్పించాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఎంఈఓ అందుబాటులో లేకపోవడంతో ఎమ్మార్సీ సిబ్బందికి స్వీపర్లు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో కోటి పోలమ్మ, పల్లాలమ్మ, మంగాయమ్మ, సీఐటీయూ నాయకులు శ్రీదేవి, వెంకటరత్నం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శీతలంలో వెచ్చని నేస్తాలు

- తగ్గుతున్న ఉష్ణోగ్రతలు
- ఊపందుకుంటున్న ఉన్ని వస్త్రాల కొనుగోలు
- పట్టణాలు, ప్రధాన గ్రామాల్లో స్టాల్స్



ఉన్ని దుస్తులు కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

రాయవరం: శీతాకాలం అంటే గుర్తొచ్చేది చలి మంటలు, వెచ్చని ఉన్ని వస్త్రాలు. ఈ కాలంలో పగటి సమయం తక్కువ గాను, రాత్రి సమయం ఎక్కువ గాను ఉంటుంది. ఈ సీజన్‌లో రాజస్తాన్, మధ్యప్రదేశ్, నేపాల్ ప్రాంతాల వ్యాపారులు పట్టణాలతో పాటు రూరల్‌లోని కొన్ని ప్రాంతాలను పలకరించడం ఏటా మామూలే. ఈ ఏడాది కూడా వీరు వెచ్చని నేస్తాలను వెంటబెట్టుకుని వచ్చారు. ప్రస్తుతం చలి పెరుగుతుండడంతో వ్యాపారులు ఇతర రాష్ట్రాల నుంచి గ్రామాలకు వచ్చి ఉన్ని దుస్తుల అమ్మకాలు సాగిస్తున్నారు. ప్రస్తుతం క్లస్టర్‌లోని మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల పరిధిలో ఉన్న వస్త్ర వ్యాపారులు షాపులను వేసి అమ్మకాలు ప్రారంభించారు.

తగ్గుతున్న ఉష్ణోగ్రతలు

రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాలలోని మండపేట, రామచంద్రపురం పట్టణాలతో పాటుగా మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం, రామచంద్రపురం, కె.గంగవరం, కాజులూరు మండలాల్లో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నాయి. రోజులు గడిచే కొద్దీ ఉష్ణోగ్రతలు మరింతగా తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం 30–32 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉష్ణోగ్రతలు మరింత కనిష్టానికి పడిపోయే అవకాశాలు ఉన్నాయి.

ఇప్పటికే చేరుకుంటున్న వ్యాపారులు

అక్టోబరు చివరి మాసం నాటికే ఉన్ని వస్త్రాలు అమ్మే వ్యాపారులు పట్టణం, పల్లె ప్రాంతాలకు చేరుకున్నారు. మండపేట, రామచంద్రపురం పట్టణాలతో పాటు మండల కేంద్రాలు, ప్రధాన రహదారుల్లో ఉన్ని వస్త్రాలను అమ్మే వ్యాపారులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. స్టాల్స్ వద్ద ఉన్ని వస్త్రాలు అమ్మకాలు చేపట్టడంతో పాటు, కొందరు వ్యాపారులు గ్రామీణ ప్రాంతాలకు తీసుకుని వెళ్లి అమ్మకాలు సాగిస్తున్నారు. ఉన్ని వస్త్రాలు సామాన్య, మధ్య తరగతి ప్రజలకు కూడా అందుబాటులో ఉండడంతో పలువురు వాటిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. చలి పెరుగుతుండడంతో ఉన్ని వస్త్రాల అమ్మకాలు ఊపందుకుంటున్నాయి.

ఆధునికత వైపే మొగ్గు

ఉష్ణోగ్రతలు తగ్గడంతో ప్రజలు కూడా ఉన్ని వస్త్రాల కొనుగోలుపై ఆసక్తి చూపుతున్నారు. గతంలో అల్లికల స్వెట్టర్లను వినియోగించేవారు. ఇప్పుడు ఎక్కువగా యంత్రాలపై తయారు చేసిన ఉన్ని దుస్తులు ఆకర్షణీయంగా ఉండడంతో వాటిపైనే ఆసక్తి కనబరుస్తున్నారు. చలికి తట్టుకోవడంతో పాటు వర్షం నుంచి రక్షణగా ఉపయోగపడేలా తయారు చేసిన ఉన్ని దుస్తులకు డిమాండ్ పెరుగుతోంది. చెవులను కప్పే మంకీ క్యాప్‌లు, ఆఫ్ క్యాప్‌లు, చేతులకు గ్లౌజులు, చిన్నారులను ఆకర్షించే టెడ్డీ బేర్ తరహా దుస్తులు, రగ్గులు, సోలాపూర్ దుప్పట్లు వివిధ ఆకర్షణీయమైన రంగులు, బొమ్మలతో ముద్రించిన ఉన్నిదుస్తులు అమ్మకాలకు వ్యాపారులు తీసుకుని వచ్చారు. ఉన్ని దుస్తులు రకాలను బట్టి రూ.100 నుంచి రూ.రెండు వేల వరకు వాటి ధరలు ఉన్నాయి. పట్టణాల్లో రోడ్డు పక్కన ఉన్ని దుస్తుల స్టాల్ వేసి అమ్మకాలు సాగిస్తున్నారు. గ్రామాలు, పట్టణంలోని వస్త్ర వ్యాపారులతో పాటు దూర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారులు కూడా ఉన్ని దుస్తుల అమ్మకాలు సాగిస్తున్నారు.

ఇప్పుడిప్పుడే అమ్మకాలు



అక్టోబరు నెలలోనే స్టాల్స్ వేశాం. చలి పెరగడంతో ఈ నెలలో అమ్మకాలు పెరుగుతున్నాయి. ఏటా సీజన్‌లో ఉన్ని వస్త్రాల అమ్మకాల కోసం రహదారి వెంబడి స్టాల్స్ వేస్తున్నాం. మధ్యప్రదేశ్ నుంచి ఉన్ని వస్త్రాలు కొనుగోలు చేసి ఇక్కడ అమ్మకాలు సాగిస్తున్నాం. ఈ సీజన్‌లో వ్యాపారం చేసుకుని వెళ్లి పోతాం.

– దినేష్, ఉన్ని దుస్తుల విక్రేత

చలి నుంచి రక్షణకు..



సీజన్‌లో చలి నుంచి రక్షణకు ఉన్ని దుస్తులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉంది. చిన్నారుల నుంచి పెద్దల వరకూ అందరకు ఉన్ని దుస్తుల కొనుగోలు తప్పడం లేదు. ఉన్ని దుస్తులతో పాటుగా, ఉన్నితో చేసిన రగ్గులు కూడా కొనుగోలు చేస్తున్నాం. దగ్గర్లోనే షాపులు ఉండడంతో కొనుగోలుకు ఇబ్బంది లేదు. గ్రామాల్లోకి తీసుకుని వచ్చి విక్రయాలు చేస్తున్నారు.

– కె.పెద్దిరెడ్డి, పసలపూడి, రాయవరం మండలం

ఎంపీ బోస్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



శెట్టిబలిజ వన సమారాధనలో మాట్లాడుతున్న మాజీ మంత్రి వేణు, చిత్రంలో బోస్ తదితరులు

రామచంద్రపురం రూరల్: తన నిజాయితీ, నిబద్ధత పెట్టుబడిగా రాజకీయ రంగంలో అంచెలంచెలుగా శిఖర స్థాయికి ఎదిగిన రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకోవాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. మండలంలోని వెంకటాయపాలెంలో పిల్లి అప్పారావు బీసీ కమ్యూనిటీ హాలులో శనివారం రామచంద్రపురం తాలూకా శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శెట్టిబలిజ కార్తిక వనసమారాధనలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వేణు మాట్లాడుతూ ఎవరి ఎదుగుదలకైనా సంఘం తోడ్పాటు అందిస్తుందన్నారు. అయితే వారి నిబద్ధత, కృషితో పైకి ఎదుగుతారన్నారు. అయితే చాలామంది నాయకులు తమకు ఏం చేశారని ప్రశ్నిస్తుంటారని ఎంపీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ విషయానికి వస్తే దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దే విధంగా రూపొందించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ప్రణాళికలో ఎంపీ బోస్ కీలక భూమిక పోషించారన్నారు. ఆ విధంగా తన సొంత కులానికే కాకుండా ఎందరికో మేలు చేసిన వారయ్యారన్నారు. ఎంపీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ మాట్లాడుతూ సంఘీయుల సహకారం తనను ఉన్నత స్థితికి చేర్చిందన్నారు. సంఘీయులు తమ పిల్లలను ఉన్నతంగా చదివించాలని చదువుతోనే జీవితాలు మారతాయని పేర్కొన్నారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అమలాపురం, రామచంద్రపురం నియోజకవర్గాల్లో సంఘ అభివృద్ధి రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించడం ద్వారా సాధ్యమైందని గుర్తించి వారిని ఆదర్శంగా తీసుకుని తాను రాజకీయ ప్రవేశం చేసినట్లు వివరించారు. వైద్యులు వై.మురళీకృష్ణ, కె.వెంకటరమణ, నాయకులు వి.కల్యాణి, సీహెచ్ నరేన్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో సంఘం అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం నిర్వాహకులు కట్టా సూర్యనారాయణ, నరాల ఏడుకొండలు, వాసంశెట్టి శ్యామ్, మేడిశెట్టి ఇజ్రాయేలు తదితరులను ఎంపీ బోస్, మాజీ మంత్రి వేణు, మాజీ శాసనమండలి డిప్యూటీ స్పీకర్ రెడ్డి సుబ్రహ్మణ్యంల చేతుల మీదుగా దుశ్శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ పంపన నాగమణి, వైస్ ఎంపీపీ నరాల రాజ్యలక్ష్మి, సర్పంచ్ యల్లమిల్లి సతీష్‌కుమారి, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, మూడు మండలాల నుంచి ప్రజాప్రతినిధులు, నాయకులు, సంఘ పెద్దలు, సుమారు 8 వేల మంది సంఘీయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి



పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం పదార్థాలను తనిఖీ చేస్తున్న ఆర్డీవో అఖిల

రామచంద్రపురం: ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం పాఠశాల విద్యార్థులకు నిర్వాహకులు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల తెలిపారు. పట్టణంలో శనివారం కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల ప్రాంగణంలో బీఎల్‌వోల ఆధ్వర్యంలో జరిగిన ఓటరు జాబితా వెల్లడి సవరణ కార్యక్రమాలను ఆర్డీవో పరిశీలించారు. ఈ శిబిరం ఆదివారం కూడా కొనసాగుతుందని తెలిపారు. అనంతరం ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కనీస వసతులపై తరగతి గదులకు వెళ్లి విద్యార్థులను ఆరా తీశారు, కంప్లైంట్ బాక్స్ తదితర అంశాలపై చర్చించారు. బాలికలు ఫిర్యాదు చేసే విధానం విద్యార్థులకు ఆర్డీవో వివరించారు. అనంతరం మధ్యాహ్న భోజనం వండుతున్న తీరును, వండిన పదార్థాలను ఆర్డీవో పరిశీలించారు. అనంతరం పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలనూ సందర్శించారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బీఎల్వోలు పాల్గొన్నారు.

సోషల్ మీడియాపై అవగాహన పెంచుకోవాలి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు

రామచంద్రపురం: సోషల్ మీడియా దుర్వినియోగం ఎలా జరుగుతుంది, సైబర్ క్రైం నేరాల నుంచి మనం ఎలా బయట పడాలని అనే విషయాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని డివిజినల్ లీగల్ అథారిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్ అధ్యక్షతన సోషల్ మీడియా దుర్వినియోగం, సైబర్ క్రైం అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సును శనివారం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సోషల్ మీడియా, సైబర్ క్రైం చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చట్టాల గురించి విద్యార్థులంతా తెలుసుకోవాలని, చట్టాలపై అవగాహన కలిగి ఉండటం మన బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పద్మజ, డాక్టర్ ఎస్‌వీ రమణ, అధ్యాపకులు కె.రవిబాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

శివాలయంలో వైభవంగా లక్ష రుద్రాక్ష పూజ



లక్ష రుద్రాక్ష పూజలో భాగంగా స్వామివారికి పసుపు, కుంకుమలతో అభిషేకం



లక్ష రుద్రాక్షల్లో అలరారుతున్న అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి

రాయవరం: స్థానిక అన్నపూర్ణా కాశీవిశ్వేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం లక్ష రుద్రాక్ష పూజ వైభవంగా నిర్వహించారు. అర్చకులు విలపర్తి సూర్యనారాయణశర్మ, శివాచార్య ఆధ్వర్యంలో అండ్రంగి పండు, సురేష్‌శర్మ శివాచార్య బ్రహ్మత్వంలో లక్ష రుద్రాక్ష పూజలు చేశారు. తొలుతగా గణపతి పూజ, పుణ్యాహవచనం, శత సహస్ర సంఖ్యాక లక్ష రుద్రాక్ష పూజ, అన్నపూర్ణాదేవికి సహస్ర నామ కుంకుమ పూజ, జ్యోతిర్లింగార్చన, మూల మంత్ర హోమాలు చేశారు. ఆలయ కమిటీ నేతలు మల్లిడి సుబ్రహ్మణ్యేశ్వరరెడ్డి (రుద్రారెడ్డి), సత్తి ఆంజనేయరెడ్డి పర్యవేక్షణలో చేసిన లక్ష రుద్రాక్ష పూజల్లో రాయవరం, వెదురుపాక, కొమరిపాలెం, మహేంద్రవాడ, కొంకుదురు, లొల్ల, సోమేశ్వరం తదితర గ్రామాలకు చెందిన భక్తులు, శివ స్వాములు పాల్గొన్నారు.

సోమేశ్వర స్వామికి రేపు లక్ష బిల్వార్చన

సోమేశ్వరం గ్రామంలో కొలువైన బాలాత్రిపుర సుందరీ సమేత సోమేశ్వరస్వామి వారికి సోమవారం లక్ష బిల్వార్చన, లక్ష కుంకుమార్చన నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ సోమశేఖర శర్మ శనివారం విలేకరులకు తెలిపారు. కార్తిక సోమవారాన్ని పురస్కరించుకుని స్వామివారికి చేస్తున్న లక్ష బిల్వార్చన సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో లక్ష బిల్వార్చనలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

ఖైదీలకు అన్ని సౌకర్యాలూ కల్పించాలి



కొత్తపేట సబ్‌జైలులో సౌకర్యాలపై ఆరా తీస్తున్న సీనియర్ సివిల్ జడ్జి ప్రకాష్‌బాబు

కొత్తపేట: రిమాండ్ ఖైదీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని రాజమహేంద్రవరం సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్‌బాబు సబ్‌జైలు అధికారులు, సిబ్బందికి సూచించారు. శుక్రవారం రాత్రి ఆయన స్థానిక సబ్‌జైలును ఆకస్మికంగా సందర్శించారు. లోపల అన్ని విభాగాలను తనిఖీ చేశారు. ముఖ్యంగా సెల్స్, బాత్ రూమ్స్, వంట షెడ్ పరిశీలించి, అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

అనంతరం రిమాండ్ ఖైదీల వివరాలు, రికార్డులను పరిశీలించారు. ఖైదీలతో మాట్లాడుతూ ఇక్కడ మీకేమైనా ఇబ్బందులు ఉన్నాయా? పోలీసు వారు, సిబ్బంది ఇబ్బంది పెడుతున్నారా? అని ప్రశ్నించారు. అవగాహన లేకో, క్షణికావేశంలోనో తప్పులు, నేరాలు చేస్తారు. వాటి గురించి ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. ఆ తప్పులు, నేరాలు మళ్లీ చేయకుండా, సత్ప్రవర్తనతో మెలిగి, భవిష్యత్ జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందమయం చేసుకోవాలని సూచించారు.

నిబంధనలు మీరితే చట్టపరమైన చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న మేనేజర్ మూర్తి

రామచంద్రపురం: పురపాలక పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా పందులు సంచరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ మేనేజర్ పీఎస్ఆర్ మూర్తి అన్నారు. పందుల సంచారంపై ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదుల మేరకు కమిషనర్ అయ్యప్పనాయుడు ఆదేశాల మేరకు మేనేజర్ మూర్తి పట్టణంలోని పందుల పెంపకం యజమానులతో శనివారం సమావేశం ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను ఫిర్యాదులను వారికి వివరించారు. పందుల సంచారం మూలంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారు తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయన పందుల పెంపకం దారులకు వివరించారు. పందులను యజమానులకు కట్టడి చేసుకోవాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలన్నారు. పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో పందులను కట్టడి చేసుకోవాలని లేకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన వివరించారు.

ఘనంగా సత్యసాయి జయంతి



ద్రాక్షారామ సత్యసాయిబాబా ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

కాజులూరు: మండల గ్రామాల్లో శనివారం పుట్టపర్తి సత్యసాయిబాబా జయంతి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకొన్నారు. గొల్లపాలెంలో సత్యసాయి భజనమండలి సభ్యుల ఆధ్వర్యంలో వేకువజామున నాలుగు గంటలకు సుప్రభాతం, నగర కీర్తన చేపట్టి భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామికి రుద్రాభిషేకం నిర్వహించి గ్రామవీధుల్లో రథోత్సవం చేపట్టారు. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించి పలువురు పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. స్థానిక సత్యసాయి భజనమండలి వ్యవస్థాపక అధ్యక్షుడు గంటా ధనరాజు, భజనమండలి సభ్యులు పెంకే సత్తిబాబు పాల్గొన్నారు.

మండపేట: సత్యసాయిబాబా జయంతి వేడుకలు శనివారం పట్టణంలో ఘనంగా జరిగాయి. వల్లూరివారి వీధిలోని సత్యసాయిబాబా ఆలయంలో ఈ వేడుక నిర్వహించారు. సత్యసాయి సేవాసమితి కన్వీనర్, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ల జోగేశ్వరరావు సతీమణి విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఉదయం నుంచి పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు బాబాను దర్శించుకుని కేక్ కట్ చేసి భక్తులకు పంచారు. సత్యసాయిబాబా భక్త మండలి నిర్వాహకులు సాయికుమార్ బాబు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ద్రాక్షారామలో..

రామచంద్రపురం రూరల్: ద్రాక్షారామలోని సత్యసాయి మందిరం వద్ద బాబా జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. మందిరంలోని బాబా సన్నిధిలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కన్వీనర్ విస్సాప్రగడ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నగర సంకీర్తన, ప్రశాంతి పతకం ఆవిష్కరణ, అష్టోత్తర పూజ, 99 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. సభ్యులు కేవీఎస్ పాపాజీ, వై. రాజారావు, పెన్నాడ వెంకట్రావు, సమయమంతుల గణేశ్, సుతాపల్లి విజయలక్ష్మి సాయి భక్తులు సహాయ సహకారాలు అందించారు. అలాగే నున్న వారి వీధిలో నున్న నరసింహమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు.

కపిలేశ్వరపురం మండలం అధికారులు

ఎ.శాంతి	మండల ప్రత్యేకాధికారి	9154409527
చిన్నారావు	తహసీల్దార్	8008803196
వెంకటేశ్వరరావు	డిప్యూటీ తహసీల్దార్	9441814301
కేవీఎస్ రమేష్‌కుమార్	ఏఓ, వ్యవసాయ శాఖ	8331056560
డా.పీఎస్ఎస్‌డి రత్నకుమారి	వైద్యాధికారి, అంగర	9247861182
డా.కె.విజయదీపిక	వైద్యాధికారి అచ్యుతాపురం	9182650968
డా.సీహెచ్.రాకేష్ కృష్ణ చౌదరి	వైద్యాధికారి, వాకతిప్ప	9742129535
కె.తాతారావు	ఎంఈఓ, విద్యాశాఖ	9492479542
కె.శ్రీనివాసరెడ్డి	ఏఈ, హౌసింగ్	7093930492
వీరభద్రరాజు	ఆర్‌డబ్ల్యూఎస్	9440387471
ఎన్.షాలెంరాజు	ఏఈ విద్యుత్ శాఖ	9440812645
డా.సీహెచ్.ఇందుప్రియ	వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, కేపీపురం	9059032457
డా.వీవీరమణమూర్తి	వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, అంగర	9989789978
అధికారి గజలక్ష్మి	సీడీపీఓ మండపేట ప్రాజెక్ట్, ఐసీడీఎస్	8500758785
త్రిమూర్తులు	ఏఈ ఇరిగేషన్ ఆలమూరు సెక్షన్	9989329772
సుబ్రహ్మణ్యం	ఏఈ ఇరిగేషన్ కోటిపల్లి సెక్షన్	9908484824
అజీజ్	ఏఈ, ఇరిగేషన్ రామచంద్రపురం సెక్షన్	8500786756
వి.సుజాత	ఏఈ, ఇరిగేషన్ ద్రాక్షారామ సెక్షన్	7702322777
దొరరాజు	సీఐ, మండపేట రూరల్	9440796537
డి.రవికుమార్	ఎస్సై, అంగర పోలీస్ స్టేషన్	9440900770
సాయి చంద్రిక	ఏఈ డ్రెయిన్స్, రామచంద్రపురం	8886066939
వై.వెంకటేశ్వరరావు	డిప్యూటీ ఈఈ, ఆర్‌అండ్‌బీ, ఆర్సీపురం	9440818285
వి.వెంకటరమణ	ఏఈ, ఆర్‌అండ్‌బీ, మండపేట సబ్‌డివిజన్	9440818537
జి.దుర్గాప్రసాద్	ఏపీఎం, ఐకేపీ	9652304198
డేవిడ్‌రాజు	ఎఫ్‌డీఓ, మత్స్యశాఖ	9948029350
కె.రవికిరణ్	ఏపీఓ, ఎన్ఆర్ఈజీఎస్	7702072981
డీవీ రాఘవులు	మండల ఇంజినీరింగ్ అధికారి	9966526720
కామేశ్వరరావు	ఎండోమెంట్ అధికారి	9908792945
పేపకాయల భాస్కరరావు	మేనేజర్, ఆర్టీసీ, ఆర్సీపురం డిపో	7382825536
కేడీఎస్ఎస్‌కుమార్	మేనేజర్, ఆర్టీసీ, రావులపాలెం డిపో	9959225537
వెంకటేశ్వరరావు	ఏఎస్‌డబ్ల్యూఓ, సోషల్‌వెల్ఫేర్	9492168780
కె.శివనాగమల్లేశ్వరరావ	కార్మికశాఖ అధికారి	9492555059
డీఎస్ఎన్ మూర్తి	ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్	9849352664
నాగేశ్వరరావు	ఎక్సైజ్ సీఐ ఆలమూరు	9701287828
కోటేశ్వరరావు	ఉద్యాన శాఖాధికారి	8712625210